రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం

తేదీ : మార్చి 01, 2014

# ఎస్.ఆర్.సి.సి. లో నా అనుభవం

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

పోయిన వారము నేను నా పాత కాలేజీ, శ్రీ రామ్ కాలేజీ అఫ్ కామర్స్ కి వెళ్ళాను, నేను అక్కడ డిగ్రీ చదువుతున్నప్పుడు గడిపిన ఆ మూడు సంవత్సరాలు నా జీవితములో మరుపురాని రోజులు. 1970లలో వ్యాపార సంబంధిత చదువులలో ఆ కాలేజీకి ఉన్నతమైన విద్య సంస్థగా పేరొందినది. ఇప్పటికి కూడా ఆ పేరును నిలబెట్టు కొనుచున్నది.

"పొలిటికల్ రూట్స్" అనే కార్యక్రమాన్ని రికార్డు చేయడానికి నేను ఆ కాలేజీకి వెళ్ళవలసి వచ్చినది. ఈ కార్యక్రమాన్ని ఎన్.డి.టి.వి. తీసి, ప్రసారం చేసింది, దానికి భర్ఖ దత్ యాంకరుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని కాలేజీలో వున్న స్పోర్ట్స్ జిమ్నాసియంలో రికార్డు చేసారు. దీనిని 2010 కామన్ వెల్త్ గేముల సందర్భముగా సాధన సౌకర్యార్థం నిర్మించారు. వంద మంది విద్యార్థి శ్రోతలు నా చుట్టూచేరారు. వాళ్ళు చాల తెలివిగల వారని నేను ప్రత్యేకముగా చెప్పవలసిన అవసరము లేదు. ఈ కాలేజీలో సీటు సంపాదించాలంటే 96% కన్నా ఎక్కువ మార్కులు వచ్చివుంటేనే సాధ్యము అవుతున్నది. ఆ ప్రేక్షకులలో ఎక్కువ మంది అనేక విద్యా సంస్థలలో ప్రధమ స్థానము పొందిన వారే. వారిలో చాల మంది ఆర్ధిక వ్యవహారాల సలహాదారులుగానో, యాజమాన్య సలహాదారులుగానో, ఛార్టర్డ్ అకౌంటెంట్ వృత్తినో చేపట్టాలని వారు ఆశిస్తున్నారు. ఈ అభివృద్ధి చెందుతున్న ఆర్ధిక లోకములో తమ ఉద్యోగ పర్వాన్ని మొదలు పెట్టాలని ఆశిస్తున్నారు.

ఆ విద్యార్థులు నన్ను రాజకీయ నాయకత్వము, ఆర్ధిక విదానాలు, అవినీతి, అనేక ప్రస్తుత వ్యవహారాల గురించి నన్ను ప్రశ్నించారు. వారికీ కొన్ని విషయాల పై ఉన్న సందేహాలను పోగొట్ట వలసిన బాధ్యత ఉంది. వారిలో కొందరు మా పార్టి తప్పు చేసినది అనుకున్న విషయాల పై నన్ను ప్రశ్నించారు. ఈ చర్చ వాతావరణము చాల పద్దతిగా సాగినది. విషయ జ్ఞానం తుక్కువగా ఉన్న ఏ అతిధికి అయినా ఈ

విద్యార్ధులను ఎదురుకోవడం చాల కష్టమే. ఈ కార్యక్రమం రికార్డింగ్ పూర్తి అయిన తరువాత నా మనసులో రెండు ఆలోచనలు తిరగడము మొదలు పెట్టాయి. మొదటిది, వీరిలో కనపడిన గంభీరత మన ప్రజా ప్రతినిధులలో ఎప్పుడైనా కనిపింస్తుందా. రెండదవది, యువతలో ఈ గుణములు వుంటే మన దేశము భవిష్యత్తులో నిస్సందేహముగా  ముందుకు వెళుతుంది.

✵✵✵✵✵